జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతిపక్షం - ప్రజలకోసం
నిజామాబాద్, కామారెడ్డి
మంగళవారం 31 డిసెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే,పక్కాగా నిర్వహించాలి,కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలనీ, పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో తక్కువ పనితీరు కనబరచిన మండల ప్రత్యేక అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సర్వే వేగవంతంతో పాటు నాణ్యత కలిగి ఉండాలని అన్నారు. గ్రామ పంచాయతీ వారీగా పనితీరును మెరుగు పరచి త్వరగా సర్వే పూర్తి చేయాలనీ తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలనలు చేయాలని, తక్కువ పనితీరు కనబరచిన ప్రాంతాల్లో ఫోకస్ చేయాలని సూచించారు. కామారెడ్డి, బిచ్కుంద, నాగిరెడ్డి పేట్, నసురుల్లబాద్, పిట్లం, జుక్కల్, రామారెడ్డి, భిక్నూర్ మండలాల్లో తక్కువ శాతం ఇండ్ల సర్వే జరిగిందని, ఆయా మండలాల్లో వేగంగా పూర్తిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## భరించలేని కంపు కొడుతుంది..
# పట్టించుకోండి సారు..!



- -ఒక్కక్షణం కూడా అక్కడ రోడ్డుపై నిలబడలేని పరిస్థితి
- -రోడ్డు పక్కనే చెత్త,చెదారం వెంటనే తొలిగించాలని గ్రామస్థుల డిమాండ్
- -ఇదేనా ప్రత్యేక అధికారుల పాలన!
- -స్వచ్ఛ సర్వేక్షన్ నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు

*నాగిరెడ్డి పేట్,డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):*

ఆ చెత్త కంపుని భరించలేము ఒక్క క్షణం అక్కడ నిలబడితే ప్రాణం పోయినంత పనే.ఇక రోడ్డుపై వెళ్లే గ్రామస్థులకు ఆ చెత్త వ్యర్థలా నుండి వచ్చే వాసనకు ముక్కులు మూసినా తట్టుకోలేని దుర్గంధం వెదజలుతుంది. ఇది మండల కేంద్రంలోని రామాలయం పక్కనగల వదల్పర్తి గ్రామానికి వెళ్లే దారి దుస్థితి ...ప్రధాన రహదారిని ఆనుకోని మండలకేంద్రం నుంచి వదల్పర్తి గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డు పక్కనే చెత్తను పారబోశారు.దాంతో ఆ చెత్తకుప్పల నుండి వచ్చే దుర్గంధంతో గ్రామస్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు దానికి తోడు మటన్ చికెన్ దుకాణదారులు ఆ వ్యర్థాన్ని అక్కడ పడి వేయడంతో కుక్కలు వాటిని తీసుకొచ్చి రోడ్డుపై పడివేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చెత్త పోయడానికి ప్రత్యేకంగా డంపింగ్ యార్డులు నిర్మించిన విషయం విధితమే కానీ వాటిని వాడడమే అధికారులు మర్చిపోయారా లేదా మాకే వరు అడుగుతారు అనుకన్నారా? అనే ఆరోపణలు మాత్రం ప్రజల నుండి వినిపిస్తున్నా యి.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ చెత్తను తొలిగించి రోగాల బారిన పడకుండా చూడాలని వేడుకుంటున్నారు.

వివరాలు 2లో..

## మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

### -పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు

### -సింధు శర్మ



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 30( ప్రజా జ్యోతి)** నూతన సంవత్సరం సందర్భం గా మద్యం సేవించి వాహనాలు నడపరాదని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. జిల్లాలో పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని, కేంద్ర ప్రభుత్వం, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పరమపదించడంతో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశాలు ఉన్నాయి అన్నారు. యువతకు 2024 సంవత్సరంలో ముగుస్తున్న సందర్భంగా 31న శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మద్యం తాగి రోడ్లమీదకి రావద్దని, గొడవలు చేయవద్దని, మద్యం తాగి వెహికల్స్ నడపవద్దని తెలిపారు. మద్యం తాగి వెహికల్స్ నడిపితే శిక్షఅర్హులు అవుతారని మీకోసం ఇంటి వద్ద ఫ్యామిలీ ఉందని గుర్తించాలని ఫ్యామిలీని దృష్టిలో పెట్టుకొని ఇంటి వద్దని ఉండాలని కోరారు.

## మహిళల భద్రతను గాలికొదిలేసిన సీఎం రేవంత్ రెడ్డి

### - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.



**ప్రజాజ్యోతి నిజామాబాద్ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రైతు రుణమాఫీ పూర్తి చేయకుండా రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు రైతు భరోసాకు అనేక షరతులు విధించే ప్రయత్నం చేస్తూ దగా చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదన్న విషయం డీజీపీ వెల్లడించిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని ప్రస్తావించారు. అక్రమ కేసులు బనాయిస్తూ సీఎం రేవంత్ రెడ్డి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని తెలిపారు. సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పదేళ్ల పాటు ప్రజలను కేసీఆర్ కన్నబిడ్డలను చూసుకున్నట్లుగా చూసుకున్నారని, కానీ కాంగ్రెస్ పార్టీ

# భరించలేని కంపు కొడుతోంది.. పట్టించుకోండి సారు!



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):** ఆ చెత్త కంపుని భరించలేము ఒక్క క్షణం అక్కడ నిలబడితే ప్రాణం పోయినంత పనే.ఇక రోడ్డుపై వెళ్లే గ్రామస్థులకు ఆ చెత్త వ్యర్థాలా నుండి వచ్చే వాసనకు ముక్కులు మూసినా తట్టుకోలేని దుర్గంధం వెదజల్లుతుంది. ఇది మండల కేంద్రంలోని రామాలయం పక్కనగల వదల్పర్తి గ్రామానికి వెళ్లే దారి దుస్థితి...ప్రధాన రహదారిని ఆనుకోని మండలకేంద్రం నుంచి వదల్పర్తి గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డు పక్కనే చెత్తను పారబోశారు.దాంతో ఆ చెత్తకుప్పల నుండి వచ్చే దుర్గంధంతో గ్రామస్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు దానికి తోడు మటన్ చికెన్ దుకాణదారులు ఆ వ్యర్థాన్ని అక్కడ పడి వేయడంతో కుక్కలు వాటిని తీసుకొచ్చి రోడ్డుపై పడివేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చెత్త పోయడానికి ప్రత్యేకంగా డంపింగ్ యార్డులు నిర్మించిన విషయం విధితమే కానీ వాటిని వాడడమే అధికారులు మర్చిపోయారా లేదా మాకేవరు అడుగుతారు అనుకున్నారా? అనే ఆరోపణలు మాత్రం ప్రజల నుండి వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ చెత్తను తొలిగించి రోగాల బారిన పడకుండా చూడాలని వేడుకుంటున్నారు.

**పట్టించుకోని ప్రత్యేక అధికారులు...**

మండలంలోని పంచాయతీల పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. సర్పంచుల పదవీకాలం ముగిసి 11 నెలలైన,ప్రభుత్వం గ్రామాల్లో ప్రత్యేక అధికారులను నియమించిన విషయం తెలిసిందే. అయిన గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితి మరింత దిగజారింది. వేసవి, వర్షాకాలం ముగిసినా, చలికాలంలో కూడా పారిశుధ్య నిర్వహణ పూర్తిగా నిలిచిపోవడం ప్రజల ఆవేదనకు కారణమవుతోంది.గ్రామాలల్లో దోమలపై ఫ్యాగింగ్ పిచికారీ చేయడంలో నిర్లక్ష్యం,చెత్త సేకరణ నామమాత్రంగానే ఉండడం వంటి కారణాలతో గ్రామీణ ప్రజలు మలేరియా,డెంగ్యూ వంటి జ్వరాలకు బారినపడుతున్నారు.మండల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో కనిపించకపోవడం,వల్లే పారిశుధ్య వ్యవస్థపై పట్టువదిలి ఉండటంతో ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో చెత్తచెదారంతో నిండిపోయిన దృశ్యాలు అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.ఇకనైనా గ్రామీణ పారిశుధ్యంపై అత్యవసర చర్యలు తీసుకోవాలని,మండల అధికారులపై పర్యవేక్షణను కఠినంగా అమలు చేయాలని ప్రజలు చేస్తున్నారు.

## ఒక్కక్షణం అక్కడ నిలబడితే ప్రాణం పోయినంత పనే అవుతుంది



మండల కేంద్రమైన గోపా ల్ పెట్ కు రావా లంటే మేము ఈ రోడ్డునే తరచుగా ప్రయా ణిస్తాం.ఈ రహదారికి ఆనుకుని డంపింగ్ యార్డ్ ఉండడంతో ఆ చెత్త కంపుని భరించలేము ఒక్క క్షణం అక్కడ నిలబడితే ప్రాణం పోయినంత పనే అవుతుంది ఆ చెత్త నుండి వచ్చే దుర్వాసనతో రోగాల బారిన పడుతునాం.ఇప్పటికైనా అధికారులు స్పందిచి చెత్తను తోలించాలని కోరుతున్నానుల

**-బీల్యా మాల్తుమ్మెద తండా వాసి**

## ఈ రోడ్డు వెంబడి ప్రయాణించాలంటే భయంగా ఉంది



మండల కేంద్రానికి సమీపంలో ఉన్న వదల పర్తి గ్రామం నుంచి గోపాల్పేట్ రావాలంటే ఈ రహదారి గుండా ప్రయా ణించవలసి వస్తుంది. కానీ ఈ రోడ్డు వెంబడి ప్రయాణిం చాలంటే భయంగా ఈ రహదారికి ఆనుకుని డంపింగ్ యార్డ్ ఉండడంతో ప్రతినిత్యం చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ లో వేస్తున్నారు.దాంతో ఒక్కక్షణం కూడా అక్కడ నిలబడలేకపో తున్నాం. చ పాటు జంతు కళేబరాలు అక్కడ పడి వేయడంతో కుక్కలు అక్కడే ఉం టున్నాయి . ఆ కుక్కల ఎప్పుడు వెంభడిస్తాయో అనే భయంతో పాటు దుర్గంధంతో ప్రాణాలు అరచేతిలో పట్టుకొని ప్రయణిస్తున్నాం.ఇప్పటికైనా అధికారులు స్పందిచి చెత్తను తోలించాలని కోరుతున్నాను.

**-శ్రీకాంత్ వదలపర్తిగ్రామ వాసి**

## మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

### తాడ్వాయి పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు : ఎస్సై వెంకటేశ్వర్లు



**తాడ్వాయి డిసెంబర్ 30( ప్రజా జ్యోతి)** తాడ్వాయి మండల ప్ర జలకు, యువతకు 20 24 సంవత్సరం ముగుస్తున్న సందర్భంగా 31 దావత్ లు శాంతియుతంగా ఇండ్ల వద్దనే జరుపుకోవాలని తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లా డుతూ.. మద్యం తాగి రోడ్లమీదకి రావద్దని, గొడవలు చేయవద్దని, మద్యం తాగి వెహికల్స్ నడపవద్దని తెలిపారు. మద్యం తాగి వెహికల్స్ నడిపితే యాక్సిడెంట్ జరిగే అవకాశం ఉంటుందని మీకోసం ఇంటి వద్ద మీ ఫ్యామిలీ ఉందని గుర్తించాలని మీ ఫ్యామిలీని దృష్టి లో పెట్టుకొని ఇంటి వద్దని ఉండాలని తెలిపారు. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి ఒంటిగంట వంకు తాడ్వాయి మెయిన్ సెంటర్లలో పోలీస్ పికెట్ ఉంటుందని మద్యం తాగి వెహికల్స్ నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకొని వెహికల్స్ సీజ్ చేసి కేసులు చే యడం జరుగుతుందని తెలిపారు. మండల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని తెలి పారు. మండల ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మధ్యాహ్నభోజనం అమలు కాక.. విద్యార్థుల అవస్థలు



**నాగిరెడ్డిపేట్, డిసెంబర్30(ప్రజాజ్యోతి)** :నాగిరెడ్డిపేట్ మండలంలోని జప్తి జాన్కంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు కాక.. విద్యార్థుల అవస్థలు పడుతున్నారు ఈ పాఠశాలలో 63 మంది విద్యార్థులు ఉండగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే మధ్యాహ్నం భోజనం పథకం అమలు కాకపోవడంతో పేద విద్యార్థులు తమ ఇండ్ల నుంచి టిఫిన్ బాక్సులు తీసుకొస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనసూయ సోమవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు మంచి భోజనం అందించి వారికి ఆకలి బాధలనుంచి కడుపు నింపాలనే సదుద్దేశంతో ఈ పథకమును ప్రారంభించగా గత ఐదు నెలలుగా ఈ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించకపోవడం పాఠశాలకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఆకలితో అవస్థలు కష్టాలు పడుతున్నారు.మధ్యాహ్నం అర్ధాకలితో తరగతి గదిలో కూర్చుంటున్నామని విద్యార్థులు పేర్కొన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మధ్యాహ్న భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## ఓయమ్మ నా పల్లెసీమ కోసం గాయనీ గాయకుల ఎంపికకు అపూర్వ స్పందన

### గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించనున్న పాటలో జిల్లా కళాకారులకు అవకాశం

### నిజామాబాద్ జిల్లా గొప్ప కళాకారులకు పుట్టినిల్లు వరంగల్ శ్రీనివాస్, రేలారే రేలా గంగా, అష్ట గంగాధర్




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఓయమ్మ నా పల్లెసీమ కోసం గాయనీ గాయకుల ఎంపికకు అపూర్వ స్పందన లభించిందని,నిజామాబాద్ జిల్లాలో గొప్ప కళాకారులకు పుట్టినిల్లు అని ప్రజా కవి, గాయకులు, సినీ గేయ రచయిత, సంగీత దర్శకులు వరంగల్ శ్రీనివాస్, రేలారే రేలా గంగా, ప్రముఖ గాయకులు అష్ట గంగాధర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో నిజామాబాద్ ఉమ్మడి జిల్లా కళాకారుల ఎంపికలు ఉదయం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రెలారే రేలా గంగా సభ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజా కవి, గాయకులు, సినీ గేయ రచయిత, సంగీత దర్శకులు వరంగల్ శ్రీనివాస్, ప్రముఖ పాటల రచయిత, గాయకులు మల్లిక్ తేజ విచ్చేశారు. ఈ ఎంపికలకు ఉమ్మడి జిల్లా నుంచి 76 మందికి కి పైగా కళాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ శ్రీనివాస్మాట్లాడుతూ.. నూతన కళాకారులకు ఇది గొప్ప అవకాశం అని, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఇంత మంది కళాకారులు ఉండటం గొప్ప విషయం అని అన్నారు. ఈ రోజు ఎంపికలు నిర్వహించడం వల్ల మట్టిలో మాణిక్యాలతో పరిచయం ఏర్పడిందన్నారు. ఎంపికైన గాయకులతో ఆల్బమ్ పాడించనున్నామని అన్నారు. నిజామాబాద్ లో ఇంత చక్కగా ఎంపికలు ఏర్పాటు చేసిన నూరేండ్ల నాఊరు కళానేతలు రేలారే రేలా గంగా, అష్ట గంగాధర్, రాంపూర్ సాయి, సాయి లావోల, క్రాంతి లక్క, సహకరించిన కర్క రమేష్, పొగరీ సంజీవ్, మహేందర్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ పాటను ఒక్కో చరణం ఒక్కో కళాకారులతో పాడించాలని ఇలా ప్రతి జిల్లాలో ఎంపికలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పాట రాయడానికి 25 ఏళ్లు పట్టిందని గుర్తు చేశారు ఈ సందర్భంగా రేలారే రేలా గంగా మాట్లాడుతూ..ప్రముఖ ప్రజా కవి గాయకులు వరంగల్ శ్రీనివాస్ రచించిన నూరేండ్ల నా ఊరు గేయకావ్యం ఓయమ్మ నా పల్లెసీమ కోసం ఇంతమంది కళాకారులు హాజరవ్వడం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని అన్నారు. చాలామంది గ్రామాలలో ఎంతో టాలెంట్ ఉన్న నిరూపించుకోలేక పోతున్నారని, ఇలాంటి వేదికలు వారికి గుర్తింపునిస్తాయన్నారు. గిన్నిస్ బుక్ లో రికార్డు సాధించనున్న ఈ పాటలో కళాకారులకు పాడే అవకాశం రావడం వారి పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ పాటలు భాగస్వాములనేందుకు గర్విస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ సీనియర్ కళాకారులు ఆర్టీసీ మల్లన్న, సవిత,దివ్య, అంజలి, వాడి రమేష్, మహేందర్,మనోజ, సాయి ధర్పల్లి, ప్రశాంత్, మహేష్ ఉమ్మడి జిల్లాల కళాకారులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 105 ఫిర్యాదులు





ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, డిసెంబర్ 30 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 105 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాసరావు, ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పదో వార్డు సమస్యలను పరిష్కరించాలి

### - ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ నాగారంలోని 10వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఐద్వా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడారు. ఈ సమస్యను వార్డు కౌన్సిలర్లకు, మున్సిపల్ అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేల దృష్టికి గతంలో చాలా సార్లు తీసుకువెళ్లామని తెలిపారు. నాగారానికి చెందిన 10వ వార్డులోని టైలర్స్ కాలనీలో మురికి నీరు ఎక్కడికక్కడ నిలువ ఉండడం వల్ల అక్కడే ఉంటున్న దాదాపు ఒక 50 కుటుంబాలు అనారోగ్యాల పాలవుతూ ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే మంచినీటి కొరత ఉండడం వల్ల బోరు ఉన్న వాళ్ళ ఇంటికి వెళ్లి నీరు తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కాబట్టి మున్సిపల్ అధికారులు టైలర్స్ కాలనీ పై ప్రత్యేక దృష్టి పెట్టి అక్కడ ప్రజల్ని ఈ సమస్యల నుంచి విముక్తి కలిగించాలని కోరారు. లేదంటే ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానికులు లత, రేఖ, సుగుణ, లక్ష్మి, కవిత, జ్యోతి, దేవి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలసిన బీఆర్ఎస్ నాయకులు



**రెంజల్, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఏకార్ పాషా ఎమ్మెల్సీ కవితను సోమవారం రోజున మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలిశారు. అనంతరం ఎమ్మెల్సీ కవితతో సాటాపూర్ మాజీ సర్పంచ్ ఏకార్ పాషా పలు అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు అయేషా ఫాతిమా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిని బెదిరించిన ఇద్దరి రిమాండ్



ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్: నిజామాబాద్ నగరంలోని మూడో టౌన్ పరిధిలో ఓ వ్యక్తిని బెదిరించిన కేసులో ఇద్దరిని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై హరిబాబు తెలిపారు. గౌతమ్ నగర్ కు చెందిన చందు ఈనెల 21న గంగాప్రసాద్ అనే వ్యక్తిని బెదిరించి రూ.2వేల నగదు, సెల్ ఫోన్ లాక్కున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి చందును అరెస్ట్ చేసి నగదు స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ గురించి విచారించగా, నగేష్ అనే విక్రయించినట్లు తెలపగా, అతన్ని అదుపులోకి తీసుకొని విచారించినట్లు పేర్కొన్నారు. కాగా, మద్యం మత్తులో ఫోన్ పోయిందని తెలపడంతో అతన్ని సైతం సోమవా ఓరం రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై హరిబాబు తెలిపారు

## ఎమ్మెల్సీ కవితను కలిసిన బినోల గ్రామస్థులు



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నవిపేట్ మండలం బినోల గ్రామంలో గ్రామస్థులంత కలిసి నిర్మిస్తున్న శ్రీ సింధూర వరసిద్ధి వినాయక గుడి పున:నిర్మాణానికి తన వంత ుగా ఆర్థిక సహాయాన్ని అందించలని, ఆ వినాయకుడి ఆల య నిర్మాణానికి తోడ్పడాలని నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత ను మర్యాదపూర్వకంగా కలిసిన బినోల గ్రామస్థుడు యేగేష్, ఎమ్మెల్సీ కవిత సానుకులంగా స్పందించి తనవంతు సహయ ాన్ని ఆలయనిర్మాణానికి అందిస్తానాని హామి ఇవ్వ డం జరిగింది ఈ కార్యక్రమంలో బినోల సొసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు, నరేష్,బ్రహ్మయ్య,కిట్టు,నరేష్,ప్రభు,గిరిష్ ఉన్నారు

## ఎస్ఐ నర్సయ్యకు ఉత్తమ ప్రతిభా పురస్కారం



ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్: నిజామాబాద్ నగరంలోని మూడవ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా పనిచేస్తున్న నర్సయ్య ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సునిత కుంచాల నుంచి ఉత్తమ ప్రతిభా పురస్కారం సోమవారం అందుకున్నారు. ఎస్ఐ నర్సయ్య కోర్టు లీగల్ ఎయిడ్ కేసుల పరిష్కరంలో చూపిన చొరవకు గాను ఉత్తమ ప్రతిభా పురస్కారంను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ నర్సయ్యను ఉన్నతాధికారులు, తోటి సిబ్బంది అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## మతోన్మాదం,కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఐ జాతీయ నేతల పిలుపు

**పాల్గొన్న సిపిఐ నాయకులు పి.సుధాకర్, వై ఓమయ్య.**





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**మతోన్మాదం,కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఐ జాతీయ నేతల పిలుపునిచ్చారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున కళాశాల మైదానంలో జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.రాజా, జాతీయ నాయకులు కామ్రేడ్. సురవరం సుధాకర్ రెడ్డి కార్యకర్తలను,ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఏర్పడ్డ సిపిఐ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించిందని, నాటి స్వాతంత్ర పోరాటం, తెలంగాణలో నైజాంకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో వేలాదిమంది కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రాణ త్యాగం చేశారని అన్నారు. దేశవ్యాప్తంగా మతోన్మాదంపై, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా, ప్రజా సమస్యలపై సిపిఐ శత జయంతి ఉత్సవాల స్ఫూర్తితో మరింత ఉత్తేజంగా పనిచేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సభలో నిజామాబాద్ జిల్లా నుండి సిపిఐ నాయకులు పి.సుధాకర్, వై ఓమయ్య, సురేష్ ఇమ్రాన్ అలీ, ఫిరోజ్ రాధా కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను చైతన్యవంతం చేయండి





## - ప్రిన్సిపాల్ ల సమావేశంలో జాయింట్ కలెక్టర్ అంకిత్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జూనియర్ కళాశాల స్థాయిలోనే విద్యార్థిని, విద్యార్థులను చదువుతోపాటు, క్రమశిక్షణ, యాంటీ డ్రగ్స్ పై చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఆయా కళాశాలలలో ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులపైనే ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ అంకిత్ అన్నారు. సోమవారం సాయంత్రం నిజామాబాద్ కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు, అన్ని రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లు ఇంటర్ బోర్డు సూచించిన మార్గ నిర్దేశకాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి పై చదువు మాత్రమే కాకుండా, వారి భవిష్యత్ పై, సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందు కు చైతన్య పరచాలని అన్నారు. అలాగే విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని పెంపొందించేందుకుగాను ఎప్పటికప్పుడు వారిని చైతన్యవంతం చేస్తూ, జీవితం పై, భవిష్యత్తుపై అవగాహన కల్పించాలని అన్నారు. దీనికోసం ఇంటర్ బోర్డు సూచించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. మానసికంగా కృంగిపోకుండా, ఆత్మహత్య శరణ్యం అనే దానికి విద్యార్థులను దరి చేరకుండా, ఎప్పటికప్పుడు వారికి మానసిక డాక్టర్ల ద్వారా సమావేశ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే టెలి మానస్ పై విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లా ఆంటీ డ్రగ్స్ కమిటీ చైర్మన్ డి.ఎస్.పి శ్రీ సోమనాథ్ మాట్లాడుతూ ప్రతి కళాశాలలో విధిగా ప్రిన్సిపాల్ లు మత్తు పదార్థాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు వారిని ఎప్పటికప్పుడు చైతన్యవంతం చేయాలని సూచించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ కోల్పోకుండా కళాశాల స్థాయి నుండి ప్రారంభం కావాలని అన్నారు. భవిష్యత్తులో సామాజిక రుగ్మతలను వారిని దరిచేరనీయకుండా ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు కృషి చేయాలని అన్నారు.జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమల పూడి రవికుమార్ మాట్లాడుతూ కళాశాల స్థాయిలో ఇంటర్ బోర్డు కమిషనర్ సూచించిన మేరకు అన్ని కళాశాలలో వెంటనే సిలబస్ పూర్తి చేసి ప్రతి కళాశాలలో విద్యార్థులను రానున్న ప్రయోగ పరీక్షలకు, వార్షిక పరీక్షలకు సంసిద్ధం చేయాలని సూచించారు. ప్రతి కళాశాలలో సీ.సీ. కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి కళాశాలలో ఆంటీ డ్రగ్స్ కమిటీలు, ఆంటీ డ్రగ్ కమిటీ లు ఏర్పాటు చేసి విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందించాలని సూచించారు. అలాగే విద్యార్థులలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించేందుకుగాను నెలకొల్పిన టెలిమానస్ 14416 నంబర్ విద్యార్థులకు తెలియజేయాలని అన్నారు. మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు ఆత్మహత్యల వైపు వారి దృష్టి మరలకుండా వారిని ఎప్పటికప్పుడు చైతన్యం చేయాలని అన్నారు. సైకాలజిస్ట్ డాక్టర్ రవితేజ మాట్లాడుతూ ప్రతి కళాశాల స్థాయిలో ఆంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థుల మానసిక స్థితిగతులను అంచనా వేసేందుకు ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల మానసిక. పరిస్థితిని అంచనా వేసి వారికి ఇంటర్ బోర్డు సూచించిన మేరకు మానసికంగా సిద్ధం చేయడానికి తాము అందుబాటులో ఉంటామని డాక్టర్ రవితేజ అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, ప్రైవేటు, ఎయిడెడ్, అన్ని రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

# బీసీలను నమ్మించి మోసం చేసింది కవిత

**- కవితకు పాల్ భయం పట్టుకుంది**

**-పదేళ్ల అధికారంలో ఏనాడు బీసీల గురించి ఆలోచించలేదు.**

**-అధికారం కోల్పోయాక బీసీల జపం**

**ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేప పాల్**

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :**తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలు కవిత ఉచ్చులో పడొద్దని, పదేళ్ల అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ పార్టీ ఏనాడు బీసీల సంక్షేమం పట్టించుకోలేదని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేప పాల్ ఆరోపించారు.నగరంలోని ఓ హోటల్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ..అధికారం కోల్పోయిన తర్వాత కేవలం స్వప్రయోజనాల కోసమే కల్వకుంట్ల కవిత బీసీల జపం చేస్తుందని ఆరోపించారు. బీసీలు ఇప్పటికైనా రాజకీయ చైతన్యం తెచ్చుకొని కవిత ఉచ్చులో పడవద్దని సూచించారు. స్థానిక ఎన్నికల్లో గెలిచిన అనంతరం ప్రజాశాంతి పార్టీ తరపున ప్రతి గ్రామంలో ఉచిత



వైద్యం, విద్య అందిస్తామన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీసీ నినాదాన్ని ఎత్తుకున్నారా న్నారు. దళితుడిని సీఎం చేస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశారని,చనిపోక ముందు డి.శ్రీనివాస్ తనతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీలను పీసీసీ చీఫ్ గా చేస్తూ బానిసలుగా మారుస్తుందని చెప్పారని పేర్కొన్నారు. మధుయాష్కీ తనను కలిసిన తర్వాతే రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ ఇచ్చారని, ఎమ్మెల్సీ కవిత కొత్త వేషం కట్టి బిసి నినాదం అందుకున్నారని, బీసీ వర్గాలకు నేను అండగా ఉండడంతో కవితకు పాల్ భయం పట్టుకుందన్నారు.బిసి లు కవిత మాయలో పడొద్దని,పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 8 లక్షల కోట్ల స్కామ్ జరిగిందన్నారు.బంగారు తెలంగాణ అంటూ అప్పుల తెలంగాణ గా మార్చారని,ప్రజా శాంతి పార్టీ అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపిస్తే వంద రోజుల్లో గ్రామాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. బీసీల ఓట్లతో అధికారాన్ని చేజిక్కిం చుకున్న కాంగ్రెస్ పార్టీ మోసం బీసీలను మోసం చేస్తోం దన్నారు.రాష్ట్రంలో ఒక్క బిసి నేతనైనా ముఖ్యమంత్రిని చేశారా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్, బీ ఆర్ఎస్, బీజేపీ పార్టీలు బిసిలను ఓటు బ్యాంక్ గా వాడుకుంతున్నాయని విమర్శించారు.

# మహిళల భద్రతను గాలికొదిలేసిన సీఎం రేవంత్ రెడ్డి

## - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.



**ప్రజాజ్యోతి నిజామాబాద్‌ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రైతు రుణమాఫీ పూర్తి చేయకుండా రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు రైతు భరోసాకు అనేక షరతులు విధించే ప్రయత్నం చేస్తూ దగా చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదన్న విషయం డీజీపీ వెల్లడించిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని ప్రస్తావించారు. అక్రమ కేసులు బనాయిస్తూ సీఎం రేవంత్ రెడ్డి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని తెలిపారు. సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పదేళ్ల పాటు ప్రజలను కేసీఆర్ కన్నబిడ్డలను చూసుకున్నట్లుగా చూసుకున్నారని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని చెప్పారు.హామీల అమలులో నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతీ మూడు గంటలకు మహిళలపై ఒక అత్యాచారం జరుగుతోందని, ప్రతీ ఐదు గంటలకు ఒక మహిళా కిడ్నాప్ అవుతోందని డీజీపీ వెల్లడించిన గణాంకాలు తెలియజేస్తున్నాయని గుర్తు చేశారు. మహిళా భద్రత కోసం కేసీఆర్ షీటీమ్స్ ఏర్పాటు చేస్తే, సీఎం రేవంత్ రెడ్డి మాత్రం మహిళా భద్రతను గాలికొదిలేశారని విమర్శించారు. పోలీసులు కాంగ్రెస్ నేతలు చుట్టూ తిరగడం తప్పా ఏం చేయడం లేదని, కేసీఆర్ హయాంలో పోలీసులు పీపుల్స్ ఫ్రెండ్లీగా ఉండేదని ఇప్పుడు కాంగ్రెస్ ఫ్రెండ్లీ పోలీసింగ్ జరుగుతోందని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత లేకపోవడం దారుణని, సీఎం రేవంత్ రెడ్డి మహిళా భద్రతపై ప్రత్యేకంగా సమీక్షించాలిని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగమంటూ తిరుగుతుంటే... సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఎప్పుడూ లేనట్లు కాంగ్రెస్ హయాంలో రెండు పెద్ద ఎన్ కౌంటర్లు జరిగాయని గుర్తు చేశారు. తుపాకి మోతలు ఉండవద్దన్న లక్ష్యంతో పరిపాలన చేసిన వ్యక్తి కేసీఆర్ అని చెప్పారు. ఇవాళ రేవంత్ రెడ్డి శాంతి భద్రతలకు భగ్నం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు మాత్రం విడుదల చేసిందని అన్నారు. పనులు సాగించని కాంట్రాక్టర్లకు బిల్లులు ఎందుకు చెల్లించిందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులను నరకయాతన పెట్టడానికే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చింద ని ఆరోపించారు. రాష్ట్రంలో రీసర్వే చేసే ముందు భూముల వివరాలు తెలియజేస్తూ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భూముల రీసర్వే పేరిట ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరు మీద రాయలన్న నమ్మకం ప్రజలకు, రైతులకు లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పై ప్రజలు నమ్మకం కోల్పోయారని, ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే రోజులు బీఆర్ఎస్ వేనని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పాలనలో నిజామాబాద్ జిల్లా అనాథగా మారిందని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. "జిల్లా నుంచి కనీసం ఒక మంత్రి కూడా లేరు. ఎంపీ ఉన్నా లేనట్లే... ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలకు పవర్ లేదన్నారు . ఓడిపోయిన కాంగ్రెస్ నాయకులే అధికారిక కార్యక్రమాలకు హాజరవుతున్నారని వ్యాఖ్యానించారు. ఆరు నెలల నుంచి నిజామాబాద్ కు పోలీసు కమిషనర్ లేకపోవడం దారుణమన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, జాతీయ నాయకుడని చెప్పుకునే షబ్బీర్ అలీ ఇక్కడి నుంచే ఉన్నా... కనీసం కమిషనర్ ను నియమించకపోవడాన్ని ప్రజల గమనించాలని అన్నారు. ఏడాదికాలంలో ఒక్క రూపాయి కూడా మున్సిపాలిటీలకు ఇవ్వలేదని , కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక కొత్త పని చేపట్టలేదని విమర్శించారు. ఎస్సారెస్పీ నుంచి నిజామాబాద్ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు ఇవ్వలేదని, మేడిగడ్డ విషయంలో కేసీఆర్ ను బద్నాం చేయాలన్న పిచ్చి ప్రయత్నంతో ఎస్సారెస్పీని ఎండబెట్టారని ధ్వజమెత్తారు. పెండింగ్ ప్రాజెక్టుల గురించి ప్రభుత్వాన్ని నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. షబ్బీర్ అలీకి నిజామాబాద్ పై ఆలోచన లేదు, పట్టిలేదని, నిజామాబాద్ జిల్లాలో ఇష్టానుసారంగా ఇసుక దందా జరుగుతోందని విమర్శించారు. ఇప్పుడు మైనింగ్ శాఖ ఆదాయం తగ్గిందని కాంగ్రెస్ నాయకుల ఆదాయం పెరిగిందని ఆరోపించారు.. ఇసుకు దోపిడీని అడ్డుకుంటామని ప్రకటించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కలిపి 3 లక్షల 79 మంది బీఆర్ఎస్ పార్టీ రుణమాఫీ చేసిందని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కేవలం 2 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసిందని వెల్లడించారు. నిజామాబాద్ జిల్లాలో ఇంకా లక్షా 2 వేల మందికి, కామారెడ్డి జిల్లాలో 75 వేల మందికి రుణమాఫీ కాలేదన్నారు. ఈ రైతులకు త్వరగా రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా , మాజీ జెడ్పీ చైర్మన్ విఠల్ రావు, అలీమ్ ,మే యర్ నీతూకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోనీ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి, ప్రజావాణి -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):** ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోనీ ప్రజల సమస్యలు పరిష్కరించుకోవడానికి అర్జీలను కలెక్టర్ కు సమర్పించడం జరుగుతున్నది. అట్టి ప్రజావాణి ద్వారా సంబంధిత అధికారులు ప్రజల దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో (78) దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించి పరిష్కరించడానికి ఆయా అధికారులకు పంపించడం జరుగుతున్నదని తెలిపారు. భూ సమస్యలు, సదరం సర్టిఫికెట్స్, వ్యక్తిగత సమస్యలు వంటి అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా అయ్యప్ప స్వామి ఆరట్టు మహోత్సవం

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్30(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆరట్టు మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి విగ్రహానికి ప్రధాన వీధులగుండా ఊరేగించి అయ్యప్ప స్వాములు పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ మండపానికి తీసుకొచ్చి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసారు. ఈ కార్యకమంలో అయ్యప్ప మాలాధారులు,భక్తులు పాల్గొన్నారు.





# వార్షిక నివేదిక, వివరాలు వెల్లడించిన ఎస్పీ సింధు శర్మ

**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):**

(708) ఆస్తి సంబంధిత నేరాలు (38) హత్యలు (35)కిడ్నాప్ (60 ) రేప్ కేసులు (513) రోడ్డు ప్రమాద కేసులు (1441) ఇతర ఐపిసి (561) స్పెషల్ లోకల్ చట్టాల కేసులు కాగా (535) మిస్సింగ్ కేసులు కలవు. హెడ్ ఆఫ్ క్రైమ్ 2023 2024 మర్డర్ 2837,ఈ సంవత్సరము జరిగిన 37 హత్యలలో (10) కుటుంబ తగాదాలు, (6) వివాహేతర సంబందాలు, (4) ఆస్తి తగాదాలు, (2) భూ తగాదాలు, (2) పాత కక్షలు (1) ప్రేమ వ్యవహారం (1) అకస్మాత్తు సంఘటన వలన జరిగినవి. 35 హత్యకేసులలో నేరస్తులను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగినది. నేరస్తులకు తొందరలోనే శిక్షపడే విదముగా అన్ని రకముల చర్యలు కూడా తీసుకోవడం జరుగుతు ంది. హెడ్ ఆఫ్ క్రైమ్ 2023 2024 హెచ్ బి బై డే 3 7 17, హెచ్ బి బై నైట్ 186 191, ఆర్డినరీ తెఫ్ట్ 486 500, మొత్తం 709708,ఆస్తి సంబందిత నేరాలలో 65 శాతం కేసులను ఛేదించి నేరస్తులను అరెస్ట్ చేసి 53 శాతం సొత్తు ఇప్పటికే స్వాదీనం చేసుకొని బాధితులకు అంధించడం జరిగినది. నేరస్తుల అందరిపై తగిన ఆధారాలతో కోర్ట్ యందు చార్జ్ షీట్ వేయనైనది. వారికి శిక్ష పడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మహిళా సంబంధిత నేరాలు 2023 2024 361 517,( 12) హత్యలు ( 2) వరకట్న మరణాలు, (61) రేప్ కేసులు (3) గృహ హింస వలన ఆత్మహత్యలు (304) గృహ హింస, ( 103) లైంగిక వేధింపులు (25) కిడ్నాప్ కేసులు కలవు. డి. ఎస్. పి కార్యాలయాల లో కౌన్సిలింగ్ నిర్వహించి సమస్యలు పరిష్కరించే విధముగా ప్రయత్నిస్తున్నాము. షీ టీం ప్రతి సబ్ డివిజన్ లో చురుకుగా పనిచేస్తూ వెంటనే స్పందిస్తూన్నాయి. ఈ సంవత్సరములో 712 అవగాహణ కార్యక్రమాలు, 2094 హాట్ స్పాట్ లను విసిట్ చేయడం జరిగినది. 72 కేసులు చేయడం జరిగినది. స్కూల్ ల యందు చేసిన అవగాహణ కార్యక్రమాల వలన నాగిరెడ్డపేట్, లింగంపేట్, భిక్నూర్, గాంధారి, నిజాంసాగర్, నస్రుల్లబాద్ స్కూల్ ఉపాధ్యాయులపై కేసులు చేయడం జరిగినవి. – రోడ్డు ప్రమాద కేసులు నేరము 2023 .2024 సంవత్సరంలో పాటాల్ మరణాలు 230 258నాన్ పాటల్ ఈ సంవత్సరము



జరిగిన 37 హత్యలలో (10) కుటుంబ తగాదాలు, (6) వివాహేతర సంబందాలు, (4) ఆస్తి తగాదాలు, (2) భూ తగాదాలు, (2) పాత కక్షలు (1) ప్రేమ వ్యవహారం (1) అకస్మాత్తు సంఘటన వలన జరిగినవి. 35 హత్యకేసులలో నేరస్తులను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగినది. అదేవిదముగా నేరస్తులకు తొందరలోనే శిక్షపడే విదముగా అన్ని రకముల చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుంది. నేరస్తుల అందరిపై తగిన ఆధారాలతో కోర్ట్ యందు చార్జ్ షీట్ వేయనైనది. వారికి శిక్ష పడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మహిళా సంబంధిత నేరాలు 2023 2024ఆపరేషన్ స్మైల్/ముస్కాన్

ఈ సంవత్సరము జనవరి మరియు జులై నెల ఒకటవ తేదీ నుండి 31 తేదీ వరకు 18 సం. లోపు బాల కార్మికులుగా పనిచేస్తున్న (84) మందిని గుర్తించి వారి తల్లి తండ్రులకు అప్పగించి తిరిగి వారిని బడిలో చేర్పించడం జరిగినది. 7 కేసులు కూడా నమోదు చేయడం జరిగింది. ముఖ్యమైనవి,దేశ ఆర్థిక వ్యవస్తను దెబ్బతీయాలని, అమాయక ప్రజలను మోసాగించాలని తయారు చేసిన 56 లక్షల 90 వేల విలువ కలిగిన 500 నోట్ల నకిలీ కరెన్సీ ని స్వాదీన పర్చుకొని అందులోని 6 గురు నేరస్థులను వారు ఉపయోగించు సామగ్రి అంతటినీ స్వాదీనం చేసుకోవడం జరిగింది. – ప్రస్తుత సమాజములో ముఖ్యమైన 6 విషయములపై సేఫ్టీ క్లబ్స్ కళాశాలలో ఏర్పాటుచేసి 1000 మంది విద్యార్థులు, తల్లితండ్రులు, ఆద్యాపకుల ఆధ్వర్యములో వారికి కూడా 1. సైబర్ సేఫ్టీ క్లబ్, 2. రోడ్ సేఫ్టీ క్లబ్, 3. ఉమెన్ సేఫ్టీ క్లబ్, 4. యాంటీ ర్యాగింగ్ ఆంటీ డ్రగ్స్ 5. సోషల్ రెస్పాన్సిబిలిటీ క్లబ్ 6. హెల్త్ అండ్ వెల్నెస్ క్లబ్స్ పై అవగాహణ మరియు ఒకరోజు శిక్షణ ఏర్పాటుచేయడం జరిగింది. – రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడానికి 61 ప్రభుత్వ పాఠశాలలోని 122 మంది విద్యార్థులులను సెలెక్ట్ చేసి రోడ్ సేఫ్టీ అంబాసిడర్ గా ఎంపిక చేసి అవగాహణ మరియు ఒకరోజు శిక్షణ ఏర్పాటు చేయడం జరిగింది. ఆదేవిదముగా హెల్మెట్ తప్పనిసరి అని, రాంగ్ రూట్ నందు, వాహనముల వేగ పరిమితికి మించి వెల్ల రాదు అని అవగాహణ కార్యక్రమాల ద్వారా తెలియపరచడం జరుగుతున్నది – ఆక్రమ%శీ%గా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠా సబ్యుల అరెస్ట్ పరీక్షలకు ఉపయోగించిన పరికరాలు స్వాదీనం చేసుకోవడం జరిగింది. – 4823 %ఎ+% నుండి %ూ×% అధికారుల వరకు ప్రతి నెల ఒకరోజు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. – బాధితులకు ఏవైనా పిర్యాదులు ఉన్నచో సంబంధిత పై అధికారుల నంబర్లు తెలుపుత పోలీసు స్టేషన్ కు వెళ్ళగానే అగుపడే విధముగా బోర్డ్ లు ఏర్పాటు చేయడం జరిగింది.

– జిల్లా పోలీసు కార్యాలయ కంప్లేంట్స్ సెల్ నంబర్ – 8712686142.

2025– సంవత్సరము,రానున్న సంవత్సరములో నేరాలు తగ్గే విధముగా మరియు ప్రజలందరికీ పూర్తి శాంతి భద్రతలతో కూడిన సమాజాన్ని అంధించే విధముగా అవసరమగు అన్ని చర్యలు తీసుకుంటాము. ముందస్తు జాగ్రత్తలను ప్రజలకు ఎప్పటికప్పుడు మీడియా మరియు సోషల్ మీడియా ద్వారా ప్రజలందరికీ తెలియచేయడం జరుగుతుంది.

కేసులలో (57) ఎన్ హెచ్ –44 పై, (18)ఎన్. హెచ్ –161 పై, (25) ఎన్ హెచ్ –765–%ణ% పై, (35) ఎస్ హెచ్ –11 పై, (51 ) పి ఆర్ రోడ్డుల పై, (64) మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్డులపై జరిగినవి.

ఇదివరకే 205 ఏ ఆర్ టి టీం యొక్క రిపోర్ట్ ల ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తరచూ ప్రమాదాలు జరిగే చోట వేగ పరిమితి తగ్గించుట కొరకు సూచిక బోర్డులను, రంబుల్ స్ట్రిప్ లు ఏర్పాటు చేయడం జరిగినది. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయు వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సైబర్ క్రైమ్ (సైబర్ నేరాలు) 2023– 2024,ప్రతి నెల మొదటి బుదవారము జిల్లా లోని అన్ని పోలీసు స్టేషన్ ల యందు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సంవత్సరం లోక్ అదాలత్ ద్వారా మన జిల్లాలో సైబర్ నేరస్తుల మోసలకు గురి అయిన 279 మంది బాదితుల యొక్క వెల కట్టలేని విలువైన రూ. 33,14,895.64/- బాదితులు తిరిగి పొందే విధముగా కోర్ట్ ద్వారా వివిద బ్యాంక్ అధికారులకు ఉత్తర్వులు జారి చేయడం జరిగినది.

# సెల్ఫీ విత్ సీఎం గ్యారంటీ

## సీఎం హామీ చిత్రంతో సెల్ఫీ దిగుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన




**కామారెడ్డి బ్యూరో, డిసెంబరు 30 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఆవరణలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలో భాగంగా 21వ రోజు కు చేరింది. సీఎం హామీ ఇచ్చినటువంటి చిత్రంతో ఫోటోలు దిగుతూ నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు సీఎం హామీని నిలబెట్టుకోవాలని తెలియజేస్తూ కామారెడ్డి మున్సిపాలిటీ ముందు చౌరస్తాలో మానవహారం చేసి సెల్ఫీ దిగి సోమవారం నిరసన తెలపడం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లో సీఎం హామీని నిలబెట్టకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలుపుతున్నాం. ఇప్పటివరకు 21వ రోజు పూర్తి అయిన ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్టు లేకపోవడం బాధ కలిగించే విషయం అని జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ తెలపడం జరిగింది. ట్రస్మా మాజీ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు ఎమ్మెల్సీ అభ్యర్థి మద్దతు తెలిపారు . వీరితోపాటు ట్రస్మా బాధ్యులు ఆనందరావు, నిస్సి ,ఉపనదుల నాగరాజు గౌడ్, శివరాత్రి యాదగిరి, శరత్చంద్ర మరియు కామారెడ్డి మండల ఉర్దూ మీడియం ఎస్ జి టి ఉపాధ్యాయులు నాయిం ఫాతిమా, హలీమా మేహజాబీన్, మరియు కుర్షిత్ గార్లు కూడా మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంపత్ మహిళా అధ్యక్షురాలు వాసంతి,నాయకులు శ్రీధర్, రాములు,కాళిదాసు, శైలజ,సంతోష్ రెడ్డి, వనజ,మంగా, శ్రీవాణి, కళ్యాణ్,సంధ్య,లింగం, కృష్ణ,దినేష్,వీణ, లావణ్య , రాజశేఖర్ సభ్యులు తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు.



# టీఎస్ఎస్ డబ్ల్యూజేప రాష్ట్ర అధ్యక్షులుగా కాదేపురం గంగన్న

## - మండల జర్నలిస్ట్ నుండి రాష్ట్ర జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడి దాకా



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం బరంగ్ ఏడ్గి గ్రామానికి చెందిన కాదేపురం గంగన్న తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీర్కూర్ మండల సామాన్య జర్నలిస్ట్ నుండి రాష్ట్ర స్థాయిలో జర్నలిస్ట్ సంఘానికి అధ్యక్షుడి స్థానానికి ఎదిగారు. బీర్కూర్ మండలంలో ప్రధాన పత్రికలైన ఆంధ్రప్రభ, సూర్య, ప్రజాశక్తి, నమస్తే తెలంగాణ పత్రికలలో మండల స్థాయి విలేకరిగా పనిచేశారు. తదనంతరం నమస్తే తెలంగాణ, దిశ పత్రికలలో బాన్సువాడ ఆర్. సీ ఇంచార్జిగా పనిచేశారు. అదేవిధంగా ప్రస్తుతం ఉదయం దిన పత్రికలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధిగా పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా 2019 లో ఏర్పాటైన తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ లో ఫౌండర్ సభ్యులుగా ఉన్న కాదేపురం గంగన్న ఐదేండ్ల పాటు రాష్ట్ర కమిటీలో ఉపాధ్యక్షులుగా కొనసాగారు. అయన పనితనాన్ని గుర్తించిన రాష్ట్ర సంఘం అయనను రాష్ట్ర అధ్యక్షునిగా హైదరాబాద్ లోని హెూటల్ పద్మినిలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం హర్షనీయం. అయన బరంగ్ ఏడ్గి గ్రామంలో 1976 జూన్ 12 వ తేదీన కాదేపురం గంగయ్య - సుందరవ్వ దంపతులకు మొదటి సంతానంగా జన్మించారు. అయన విద్యాభ్యాసం బరంగ్ఏడ్గి, వర్ని, నిజామాబాద్ లలో జరిగింది. రెక్కాడితే డొక్కాడని కుటుంబంలో పుట్టిన అయన ఇప్పటికీ పేదవాడయినప్పటికీ పేద వారికి సహాయం చేయడంలో ముందుంటారు. అదేవిధంగా చిన్నపెద్ద తేడాలేకుండా అందరినీ ఆప్యాయత మాట్లాడేతత్వం ఆయనది. గొడవలు, వివాదాలకు ఆమడ దూరంలో ఉండే ఆయనకు సౌమ్యుడిగా పేరుంది. దళితవాది, అంబేద్కర్ వాదిగా పేరున్న అయన దళితులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే స్పందించి, సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో మంచి సంబంధాలు పెట్టుకొని అందరికీ ఆప్తుడిగా ఉంటారాయన. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ను బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో అక్రిడిటేషన్ కమిటీలలో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు ప్రాధాన్యత కల్పించేందుకు పాటుపడతానన్నారు.

## పెన్షన్ల పంపిణీ నీ పరిశీలించిన మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):** కావ ూరెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రం లోని ఆనంద్ భవన్లో సోవ ంవారం పోస్ట్ మాస్టర్ సురేష్ ఆధ్వర్య ంలోఏడుగురు సిబ్బ ంది ద్వారా సామా జిక పెన్షన్లను ప్రారంభించారు. ఈ పెన్షన్ల కార్యక్రమాన్ని మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిలు పరిశీలించారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ట్రస్ట్ భవన్ సిబ్బంది సహకారంతో పంపిణీ కొనసాగుతోంది. పెన్షన్ దారులకు ఆ పంపిణీ కేంద్రం వద్ద తగిన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగింది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ మండలంలో ఎరువుల కొరత !

## - మండలంలో రెండు సొసైటీలు, 11 ఫెలైజర్ షాపులు...

**దోమకొండ, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):**

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం లో ఎరువు ల కొరత నెలకొంది, దోమకొండ సొసైటీ, మండలంలో ఉన్న 11 ఫర్టిలైజర్ షాప్ ల కు గాను యాసంగి పంటకు, డి ఏ పి, బీస్ బీస్, ఇతర కాంప్లెక్స్ ల కొరత ఉంది. 11 ఫర్టిలైజర్ షాపులు ఉండగా అందులో కొందరికి ఫర్టిలైజర్ లైసెన్సులు ఉన్న రైతులకు అందుబాటులో కు లేకుండా ఉంది. పదివేల ఎకరాలకు పైగా సాగయే వరి పంట కు దుక్కి ఎరువు కరువైంది!.

ఎరువుల కొరతపై దోమకొండ మండల ఏవో మణిదీపికను ప్రజా జ్యోతి ప్రతినిధి ముదాం శంకర్ పటేల్ వివరణ కోరగా సమాచారని సేకరిస్తున్నామని, ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. సమాచారం ఇచ్చారు కదా వారంలో రెండుసార్లు సొసైటీలో, ఫర్టిలైజర్ షాప్ లలో తనిఖీ చేస్తున్నామన్నారు. ఎవరైనా పొరపాటు చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.